ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 26.10.2024 సమయం – 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రెండు రోజుల పర్యటనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న ఛత్తీస్ ఘడ్ చేరుకున్నారు. రాయ్ పూర్ లో ఎయిమ్స్ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు.
2. ఉత్తరప్రదేశ్‌లోని జ్ఞానవాపి కాంప్లెక్స్ ప్రాంగణంలో అదనపు సర్వేను ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా చేత చేయించాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను వారణాసి కోర్టు తిరస్కరించింది.
3. ఇరాన్‌లోని సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడితో తమకు ఎలాంటి సంబంధం లేదని అమెరికా తెలిపింది.
4. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తమ మనసులోని భావాలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణి ద్వారా ప్రసారమవుతుంది.

---------

**PRESIDENT VISIT:**

రెండు రోజుల పర్యటనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న ఛత్తీస్ ఘడ్ చేరుకున్నారు. రాయ్ పూర్ లో ఎయిమ్స్ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాలలో జీవించే వారి సంక్షేమం కోసం ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడాలని కోరారు. నిరుపేద వర్గాలకు వైద్య సేవలు అందించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులను కోరారు. గత దశాబ్ద కాలంలో దేశంలో విశ్వజనీన ఆరోగ్య రక్షణ కల్పించడానికి అనేక

చర్యలు తీసుకున్నట్లు రాష్ట్రపతి చెప్పారు. కాగా, రాష్ట్రపతి నిన్న మధ్యాహ్నం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ – NIT 14వ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. నిన్న సాయంత్రం నయా రాయపూర్ లో జరిగిన కార్యక్రమంలో 70 లక్షల మంది మహిళలకు మహాథారి వందన్ యోజన్ 9 వ విడత నిధులను ఆన్ లైన్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె లబ్దిదారులతో ముచ్చటించారు.

NSD

**GYANWAPI CASE VARANASI**

ఉత్తరప్రదేశ్‌లోని జ్ఞానవాపి కాంప్లెక్స్ మొత్తం ప్రాంగణాన్ని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా చేత అదనపు సర్వే చేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను వారణాసి కోర్టు తిరస్కరించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను వారణాసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు సివిల్ జడ్జి యుగల్ శర్మ తోసిపుచ్చారు. గతంలో ఏఎస్ఐ పరిశీలించని ప్రాంతాలను కూడా సర్వే చేయాలని పిటిషన్‌లో కోరారు. వాదనలు పూర్తయిన తర్వాత ఫాస్ట్ ట్రాక్ కోర్టు తన తీర్పును అక్టోబర్ 16న రిజర్వ్ చేసింది. నిన్న ఫాస్ట్ ట్రాక్ కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ విషయంపై హైకోర్టును ఆశ్రయిస్తామని పిటిషనర్ల తరపు న్యాయవాది మదన్‌మోహన్ యాదవ్ తెలిపారు. అంజుమన్ ఇంతేజామియా మసాజిద్ కమిటీ ఈ పిటిషన్ ని వ్యతిరేకించింది.

- ఎన్ ఎస్ డి

**JAISHANKAR GERMAN FM**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న కొత్త ఢిల్లీలో జర్మన్ విదేశాంగ మంత్రి అన్నాలెనా బేర్‌బాక్‌తో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అనేక ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపై ఆమెతో విస్తృత చర్చలు జరిపారని సోషల్ మీడియా పోస్టులో ఆయన తెలిపారు. భారత్-జర్మనీల వ్యూహాత్మక భాగస్వామ్యం 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నందున ఈ భాగస్వామ్యం మరింత దృఢంగా కొనసాగుతోందని అన్నారు. జర్మనీ వైస్ ఛాన్సలర్, ఆర్థిక వ్యవహారాలు, వాతావరణ చర్యల శాఖ మంత్రి రాబర్ట్ హబెక్‌తో కూడా డాక్టర్ జైశంకర్ చర్చలు

జరిపారు. వ్యూహాత్మక, సమకాలీన, ఆర్థికపరమైన ప్రపంచ సవాళ్లపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

- ఎన్ ఎస్ డి

## PREZ-CONDOLENCES

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త రోహిణి మధుసూదన్ గాడ్‌బోలే మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతాపం వ్యక్తం చేశారు. గాడ్‌బోలే చేసిన సేవలను రాష్ట్రపతి గుర్తు చేసుకున్నారు. విజ్ఞానశాస్త్రంలో మహిళల భాగస్వామ్య పెంపుకు కృషి చేయడానికి తమ జీవితాన్ని గాడ్ బోలే అంకితం చేశారని, ఎంతోమంది బాలికలు శాస్త్రవేత్తలవడానికి స్ఫూర్తిగా నిలిచారని రాష్ట్రపతి పేర్కొన్నారు. రోహిణీ గాడ్ బోలే సైన్స్, ఇంజనీరింగ్ రంగాల్లో చేసిన సేవలకు గానూ, 2019లో పద్మశ్రీ పురస్కారం లభించింది.

రోహిణి గాడ్‌బోలే మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. రోహిణి స్ఫూర్తిదాయక, ఆదర్శ శాస్త్రవేత్త, ఆవిష్కర్త అని మోదీ పేర్కొన్నారు. రోహిణి గాడ్‌బోలే విద్యారంగానికి చేసిన కృషి రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని ప్రధానమంత్రి అన్నారు.

- ఎన్ ఎస్ డి

## CDSCO-DRUGS

కేంద్ర ఔషధ ప్రామాణిక నియంత్రణ సంస్థ - CDSCO నాలుగు ఔషధాలను నకిలీ మందులుగా గుర్తించింది. దాదాపు మూడు వేల నమూనాలను పరీక్షించగా, వాటిలో 49 మందులు స్వల్ప ప్రభావాన్ని కలిగి ఉన్నట్లుగా గుర్తించినందున వాటిని మార్కెట్ నుంచి తొలగించాలని ఆదేశించింది. పరీక్షించిన మొత్తం ఔషధాలలో దాదాపు 1.5 శాతం మాత్రమే స్వల్ప ప్రభావం కలిగినవాటిగా గుర్తించారు. భారత ఔషధ నియంత్రణ సంస్థ - సిడిఎస్‌సిఒ అధిపతి రాజీవ్ సింగ్ రఘువంశీ నిన్న కొత్తఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

- ఎన్ ఎస్ డి

## REV. ISRAEL-AIRSTRIKE

ఇరాన్‌లోని సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ పరిమిత దాడులు చేస్తుండడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. టెహ్రాన్‌లో అనేక భారీ పేలుళ్లు జరిగినట్లుగా ఇరాన్ మీడియా ప్రకటించింది. కాగా జరిగిన నష్టంపై సమాచారం అందవలసి ఉంది. అక్టోబర్ 1న ఇజ్రాయెల్ పై ఖండాంతర క్షిపణితో ఇరాన్ చేసిన దాడికి ప్రతిస్పందనగా ఈ దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళాలు తెలిపాయి. గత సంవత్సరం కాలం నుంచీ ఇరాన్ ప్రభుత్వం ఇతర అనుబంధ గ్రూపులు ఇజ్రాయెల్ పై ఎడతెరిపి లేకుండా దాడులు చేస్తోందని, వివిధ వైపుల నుంచే కాక ఇరాన్ నేలపై నుంచి కూడా దాడులు జరిగాయని ఇజ్రాయెల్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. కాగా మధ్య దక్షిణ సిరియా ప్రాంతాల్లో సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేస్తోంది. స్థానిక వార్తాకథనాల ప్రకారం ఇజ్రాయెల్ దాడి అనంతరం ఇరాక్ తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకు విమాన ప్రయాణాలను నిలిపి వేసింది. గత ఏడాది అక్టోబరు 7న ఇజ్రాయెల్ పై పాలస్తీనాలోని హమాస్ సాయుధ ఉగ్రవాదులు దాడి చేసిన నాటి నుంచీ గాజా స్ట్రిప్‌లో ఉద్రిక్తతలు ఇజ్రాయెల్-హమాస్ ల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఇటీవలే ఇరాన్ రెండు ఖండాంతర క్షిపణులపై ఇజ్రాయెల్ పై దాడి చేసింది. ఇరాన్‌పై దాడులకు తమ ప్రమేయం లేదని అమెరికా తేల్చి చెప్పింది. పశ్చిమాసియా పర్యటన ముగించుకుని US సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనీ బ్లింకెన్ అమెరికాకు తిరిగి వస్తూ ఈ విషయాన్ని తెలిపారు.

## SARDAR PATEL MEMORIAL LECTURE-ISRO CHIEF

ఇస్రో చైర్మన్ డాక్టర్ ఎస్. సోమనాథ్ ఈ మధ్యాహ్నం న్యూఢిల్లీలోని ఆకాశవాణి రంగ్ భవన్‌లో 2024 సర్దార్ పటేల్ స్మారక ఉపన్యాసం చేయనున్నారు. "ఇండియన్ స్పేస్ ఒడిస్సీ: ఇన్ సెర్చ్ ఆఫ్ న్యూ ఫ్రాంటియర్స్" అనే అంశంపై ప్రసంగిస్తారు. మాజీ ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జ్ఞాపకార్థం ప్రసార భారతి ఈ ఉపన్యాసాన్ని ఏర్పాటు చేసింది.

- ఎస్ ఎస్ డి

## RAILWAY-SPECAIL TRAIN

దీపావళి, ఛత్ పూజతో సహా రాబోయే పండుగల దృష్ట్యా, ప్రయాణికుల సౌకర్యార్థం ఉత్తర రైల్వే ఈరోజు నుండి వచ్చే నెల 7వ తేదీ వరకు 195 అదనపు ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. ఈ రైళ్లు ప్రధానంగా కొత్త ఢిల్లీలోని ఆనంద్ విహార్ రైల్వే స్టేషన్ నుండి దేశంలోని తూర్పు ప్రాంతాలకు బయలుదేరుతాయి. ప్రయాణీకులకు సౌకర్యవంతమైన ప్రయాణాలకు ఈ ఏడాది లక్షా డెబ్బై వేలకు పైగా అదనపు సీట్లు అందుబాటులో ఉంచుతామని ఉత్తర రైల్వే జనరల్ మేనేజర్ అశోక్ కుమార్ వర్మ ఆకాశవాణి న్యూస్‌తో చెప్పారు. ఈ ప్రత్యేక రైళ్లలో అన్ రిజర్వ్ డ్ కేటగిరీ కింద ప్రయాణికుల కోసం దాదాపు యాభై నాలుగు వేల అదనపు సీట్లు కేటాయించినట్లు అశోక్ కుమార్ చెప్పారు.

- ఎస్ ఎస్ డి

## PM-MANN KI BAAT

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ, విదేశాల ప్రజలతో తన మనసులోని భావాలను పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది 115వ సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ యొక్క అన్ని నెట్‌వర్క్ లపై, AIR న్యూస్ వెబ్‌సైట్, newssonair మొబైల్ యాప్‌లో కూడా ప్రసారమవుతుంది. ఇది AIR న్యూస్, DD న్యూస్, PMO, సమాచార, ప్రసారాల మంత్రిత్వ శాఖల YouTube ఛానెళ్ళలో ప్రత్యక్ష ప్రసారం జరుగుతుంది. హిందీ ప్రసంగం తర్వాత వెనువెంటనే ఆయా ప్రాంతీయ భాషల్లో అనువాద ప్రసంగం కూడా ప్రసారమవుతుంది.

- ఎస్ ఎస్ డి

## DAY CRICKET-IND NZ

పూణేలో భారత్ – న్యూజిలాండ్ దేశాల మధ్య పూణేలో జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్ట్ మ్యాచ్ లో న్యూజిలాండ్ రెండవ ఇన్నింగ్స్ లో 258 పరుగులు చేసి భారత్ కు 359 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. రెండవ ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ కడపటి వార్తలందేసరికి ఒక వికెట్ల నష్టానికి

96 పరుగులతో ఆడుతోంది. మొదటి ఇన్నింగ్స్ లో న్యూజిలాండ్ 259 పరుగులు చేయగా అందుకు ప్రతిగా భారత్ 156 పరుగులు మాత్రమే చేసింది. కాగా బెంగుళూరులో జరిగిన మొదటి టెస్టు మ్యాచ్ లో 8 వికెట్ల తేడాతో గెలిచిన న్యూజిలాండ్ ఈ పరంపరలో 1-0 ఆధిక్యంలో కొనసాగుతోంది.

- ఎన్ ఎస్ డి

CJI-AIR

న్యాయవ్యవస్థతో పాటు ఇతర పని ప్రదేశాల్లో మహిళలు ఎక్కువగా పాల్గొనాలని భారత ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ పిలుపునిచ్చారు. మహిళా ప్రాతినిధ్యం ఎక్కువగా ఉంటే వారి ప్రత్యక్ష అనుభవాలు నిర్ణాయక ప్రక్రియను సుసంపన్నం చేస్తుందని ఆకాశవాణి న్యూస్‌కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో సిజెఐ చెప్పారు. దేశవ్యాప్తంగా జిల్లా న్యాయశాఖకు జరిగిన ఓపెన్ రిక్రూట్‌మెంట్ పరీక్షల్లో నియామకమైన వారిలో 50 శాతానికి పైగా మహిళలు ఉన్నారని ప్రధాన న్యాయమూర్తి వెల్లడించారు. ఈ ధోరణి భవిష్యత్తులో మరింత మంది మహిళలు ఉన్నత న్యాయస్థానాలకు ఎదగడానికి మార్గం సుగమం చేస్తుందని జస్టిస్ చంద్రచూడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎన్ ఎస్ డి

SUSSADI KANAKARAJU

పద్మశ్రీ పురస్కారం గ్రహీత, గుస్సాడీ నృత్య కళాకారుడు కనకరాజు అనారోగ్యంతో నిన్న సాయంత్రం మృతి చెందారు. ఆయన వయస్సు 94 సంవత్సరాలు. కనకరాజు గుస్సాడి నృత్యాన్ని ప్రదర్శిస్తూ, నేర్పుతూ దేశవ్యాప్తంగా ఆ నృత్యానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన కనకరాజుకు 2021లో భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ప్రకటించి, అప్పటి రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ చేతుల మీదుగా ప్రదానం చేసింది. కనకరాజు మృతి పట్ల ప్రధానమంత్రి

నరేంద్రమోదీ సంతాపం వ్యక్తం చేశారు. గుస్సాడీ నృత్యాన్ని పరిరక్షించడానికి ఆయన అందించిన సహకారం, భావితరాలకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు.

- డెస్క్

**SARDAR PATEL MEMORIAL LECTURE-ISRO CHIEF**

ISRO Chairman Dr. S. Somnath will deliver the Sardar Patel Memorial Lecture 2024 at Akashwani's Rang Bhawan in New Delhi this afternoon. He will speak on "Indian Space Odyssey: In Search of New Frontiers." The lecture is organized by Prasar Bharati in memory of Sardar Vallabhbhai Patel. <><>

**PM-MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashvani at 11 AM tomorrow. It will be the 115th episode of the monthly radio programme. The programme will be broadcast on the entire network of Akashvani and Doordarshan, AIR News website and newsonair mobile app. It will also be live streamed on the YouTube channels of the AIR News, DD News, PMO and Information and Broadcasting Ministry. Akashwani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast. <><><>

**GYANWAPI CASE VARANASI**

A Varanasi court in Uttar Pradesh has rejected a plea filed by petitioners seeking additional survey by the Archaeological Survey of India (ASI) of the entire premises of the Gyanvapi complex. Civil Judge (Senior Division) of Varanasi Fast Track Court, Yugal Sharma dismissed the plea which was filed in February this year. The plea sought survey of areas not previously examined by the ASI. The fast track court had reserved its order on the matter on 16th October, following the completion of arguments. Yesterday after the decision of the fast track court, the lawyer of the petitioners, Madan

Mohan Yadav said, they will approach High Court in the matter. The Anjuman Intezamia Masajid Committee had opposed the plea.

**REV. ISRAEL-AIRSTRIKE**

Tensions have escalated in West Asia as Israel conducted precise strikes on military targets in Iran. Iranian state media reported several loud explosions in the Tehran. There was no immediate information on damage in Iran. The Israel Defense Forces said the strikes are in response to Iran's ballistic missile attack on 1st of October. In a statement the Israeli military said, regime of Iran and its proxies in the region have been relentlessly attacking Israel since last year on several fronts including direct attacks from Iranian soil. Syrian state media said, Israeli air strikes have also targeted some military sites in central and southern areas of Syria. **Meanwhile as per local media reports, Iraq has suspended all flight operations until further notice after Israeli airstrikes**. Iran recently launched two ballistic missile attacks on Israel amid the ongoing Israel-Hamas war in the Gaza Strip that began with the terror attack by Palestinain armed group Hamas on Israel on 7th October, last year. **The United States has denied any involvement in strikes on Iran.** The strike took place as US Secretary of State Antony Blinken was returning to the United States after concluding a tour of the West Asia where he and other US officials warned Israel not to further escalate the conflict in the region. <><><>

**PREZ-CONDOLENCES**

President Droupadi Murmu has extended condolences at the demise of renowned physicist Rohini Madhusudan Godbole. The President acknowledged Godbole's significant contributions and said, the physicist dedicated her life to increasing women's participation in the field of science and inspiring young girls to become scientists. In recognition of her work, Rohini Godbole was awarded the Padma Shri in 2019 for her contributions to Science and Engineering.

## DAY CRICKET-IND NZ

In Cricket, New Zealand after scoring 255 runs in its the second inning against India set a target of 359 runs on day three of the second Test match in Pune. Chasing the target at Maharashtra Cricket Association Stadium, India in second inning, were at _______ for _______ when reports last came in. In the first inning, Kiwis hit 259 runs while in response India bowled out for 156 runs. New Zealand have one nil lead in the three match series after winning the first test at Bengaluru by 8 wickets.

### JAISHANKAR GERMAN FM

External Affairs Minister Dr. S. Jaishankar held discussions with his German counterpart Annalena Baerbock in New Delhi today. In a social media post, Dr. Jaishankar said they held wide-ranging discussions on a number of regional and global issues. He said that the India-Germany strategic partnership continues to deepen as it enters its 25th year. The External Affairs Minister also held talks with German Vice Chancellor and Economic Affairs and Climate Action Minister Robert Habeck. Both the leaders exchanged views on contemporary global challenges, both strategic and economic.

### RAILWAY-SPECAIL TRAIN

In view of upcoming festivals, including Diwali and Chhath Puja, Northern Railway will operate 195 additional trips of special trains from today until 7th of next month for the convenience of passengers. These trains will primarily depart for the eastern regions of the country from New Delhi and Anand Vihar railway stations in the National Capital. Talking to Akashvani News, Northern Railway General Manager Ashok Kumar Verma said that more than one lakh seventy thousand additional seats will be available this year to ensure comfortable travel for passengers. He also mentioned that around fifty four thousand extra seats have been added for unreserved category travelers on these special trains.

**[SB- ASHOK KUMAR]**

To manage the increased passenger flow, Mr. Verma said, special waiting areas will be set up at New Delhi and Anand Vihar railway stations, providing passengers with a place to relax after purchasing tickets. He noted that all special trains heading east from New Delhi Railway Station will operate from platform number 16.